శ్రీసుధామయి

# డిటెక్టివ్ సిద్ధార్థ



# డిటెక్టివ్ సిద్దార్థ

**శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు.**

సమయం రాత్రి 7-30 ..

సాయంత్రం 5.15 నిమిషాలకు ఢిల్లీ నుండి హైదరాబాద్ బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం రెండుగంటల ప్రయాణానంతరం రాత్రి 7.30 నిమిషాలకు శంషాబాద్ లో లాండ్ అయింది.

విదేశాలకు వెళ్ళేవాళ్ళు..స్వదేశానికి తిరిగివచ్చేవాళ్ళు...ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవాళ్ళు...ఉద్యోగాల కోసం..సినిమా షూటింగ్స్ కోసం...వ్యాపారం కోసం..తమ వాళ్ళ కోసం...ఇలా ప్రయాణీకులను ఆకాశమార్గంలో తీసుకువెళ్లే / తీసుకువచ్చే ఎయిర్ పోర్టులోకి ...అప్పుడే ఒకవ్యక్తి వచ్చాడు.

ఢిల్లీ నుంచి హైద్రాబాద్ వచ్చిన ఆ యువకుడు ఎలాంటి లగేజీ లేకుండా చేతులూపుకుంటూ అప్పుడప్పుడు చేతులు ప్యాంటు జేబులో పెట్టుకుంటూ తనలో తనే పాటను హమ్ చేసుకుంటూ బయటకు వచ్చాడు.

తనవైపే వస్తోన్న క్యాబ్ ను చూసి విజిలేసాడు.

అది గమనించిన ఒక్కజంట విస్తుపోయింది.చూడ్డానికి హీరోలా వున్నాడు..ఈ జులాయి పనులేమిటా అన్నట్టు చూసింది ఆ జంట,

***

క్యాబ్ లో వెనుక సీట్ లో కూచోని రిలాక్స్ అవుతూ రెండు చేతులూ రెండువైపులా బార్లాచాపి "డ్రైవర్ భయ్యా..మన క్యాబ్ లో భక్తిపాటలున్నాయా? అడిగాడు.

ఒక్కక్షణం క్యాబ్ డ్రైవర్ కు అర్థం కాలేదు...అర్థం అయ్యాక ఏం చెప్పాలో అర్థం కాలేదు...

"సర్లే భాయ్ సాబ్..."డు యు యాక్సెప్ట్ డాలర్స్..."అడిగాడు ఆ యువకుడు

డ్రైవర్ డ్రైవ్ చేస్తూనే తల వెనక్కి తిప్పి ఆ యువకుడి వైపు చూసి.."లేదు సార్..డాలర్స్ మేమేం చేసుకుంటాం..."సాధ్యమైనంత పోలయిట్ గా చెప్పాడు...

"పోనీ ఫైవ్ హండ్రెడ్ ..థౌజండ్ నోట్స్..మన మోదీజీ బాన్ చేసాడే అవి...ఎనీ ఛాన్స్ "ఈసారి ఆ యువకుడే డ్రైవర్ సీట్ దగ్గర తలపెట్టి అడిగాడు.

డ్రైవర్ సడెన్ గా బ్రేక్ వేసి"జోక్ చేయకండి సర్..మీ దగ్గర డబ్బులున్నాయిగా...?లగేజీ కూడా లేదు"నసిగినట్టు అనుమానంగా అడిగాడు.

"ఓహ్...లగేజీ ..ఫ్లయిట్లో దొబ్బేస్తారని ట్రెన్ లో పార్సిల్ చేసి నేను ఫ్లయిట్ లో వచ్చా ...యు డోంట్ వర్రీ..నన్ను కోఠి దగ్గర దింపేసేయ్..."అన్నాడు.

డ్రైవర్ కు అనుమానాలు బడాబాబుల స్కామ్స్ లా పుట్టుకొస్తున్నాయి.

"మీరు హైద్రాబాద్ కు ఏం పనిమీద వచ్చారు సర్?అడిగాడు డ్రైవర్

"పానీపూరి తిందామని'?తాపీగా చెప్పాడు ఆ యువకుడు.

సడెన్ బ్రేక్ తో కారాపాడు డ్రైవర్.

"పానీపూరి కోసమా?

"ఏ ..పానీపూరి కోసం హైద్రాబాద్ రాకూడదా?కూల్ గా అడిగాడు

"ఏదో తేడాలా వుందే "అనుకున్నాడు డ్రైవర్

క్యాబ్ కోఠి దగ్గర ఆగింది...ఆ యువకుడు క్యాబ్ దిగి డ్రైవర్ వైపు తిరిగి"లాస్ట్ స్మాల్ డౌట్ నువ్వు షాక్ అవ్వనంటే అడుగుతా? అన్నాడు

"ఏంటి సర్? భయం భయంగా అడిగాడు డ్రైవర్

"టెన్ రూపీ కాయిన్స్ ఇవ్వొచ్చా..రిజర్వు బ్యాంకు చెల్లుతున్నాయని చెప్పింది.."అంటూ జేబులో చేయిపెట్టాడు.

"సర్ నన్నొడిపించకుండా డబ్బులివ్వండి..."ఏడుపు గొంతుతో అన్నాడు క్యాబ్ డ్రైవర్

ఆ యువకుడు పర్సులో నుంచి డబ్బు తీసిచ్చి "థాంక్యూ డ్రైవర్ సాబ్..ఐ లవ్ యు ...అన్నట్టు నీ పేరేమిటి భయ్యా..."అడిగాడు

"జేమ్స్ ,,,అనిచెప్పి క్షణం ఆగకుండా డ్రైవర్ వెంటనే క్యాబ్ ను ముందుకు కదిలించాడు.

సరిగ్గా క్యాబ్ కోఠి నుంచి రెండు మలుపులు తీసుకుని మూడవ మలుపు దగ్గరికి వచ్చేసరికి ఒక కారు క్యాబ్ కు అడ్డంగా వచ్చింది.అందులో నుంచి ముగ్గురువ్యక్తులు దిగి క్యాబ్ డ్రైవర్ ను బయటకు లాగారు.తమ కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లారు.

**జేమ్స్ మెల్లిగా కళ్ళు తెరిచాడు.కొందరు ఆగంతకులు తనను లాక్కొచ్చి ఇక్కడికి తీసుకురావడం గుర్తుంది.పెనుగులాడితే ఎక్కడ ఏంచేస్తారనే భయంతో మిన్నకుండి పోయాడు.మెల్లిగా కళ్ళు తెరిచిన జేమ్స్ కు మెల్లిమెల్లిగా తనసెక్కడికి తీసుకువచ్చారో అర్థమైంది. అదొక పాడుబడిన గోడౌస్...తుప్పుపట్టిన మిషనరీ వుంది.,తన చేతులు ఫ్రీగానే వున్నాయి,కానీ తన నడుముచుట్టూ తాళ్లతో కట్టేసారు.అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కలేదు.**

**అప్పుడే అక్కడికి నలుగురు ఆగంతకులు వచ్చారు.అందరూ లావుగా వున్నారు.ముఖాలకు మంకీ కాప్స్ వున్నాయి.**

*"భయ్యాస్ అసలు నన్ను ఇక్కడెందుకు తీసుకువచ్చారు? భయాన్ని నొక్కిపెట్టి అడిగాడు,.తాను భయపడుతున్నట్టు కనిపిస్తే ఇంకా భయపెడుతారని భయం*

"నిన్నెందుకు తీసుకువచ్చామో నీకు నిజంగా తెలియదా?ఆ నలుగురిలో ఒకడడిగాడు

"నాకేమైనా భవిష్యత్తు కలలో కనిపిస్తుందా?అయినా "నాకెలా తెలుస్తుంది? .

"ఓకే ఇందాక నువ్వు నీ క్యాబ్ లో తీసుకువచ్చావు కదా?అతనెవరు? ఆ నలుగురిలో మరొకడడిగాడు

"ప్యాసింజర్..ప్రయాణీకుడు " చెప్పాడు జేమ్స్

"అతను నీకేం చెప్పాడు..అదే నీతో ఏమ్మాట్లాడాడు?

"గప్ చుప్ అదే పానీపూరి గురించి "చెప్పాడు జేమ్స్

అంతే జేమ్స్ చెంప చెళ్లుమనిపించాడు ఇందాకటి వ్యక్తి.

"భేవకూఫ్..నీకళ్ళకు మేమెలా కనిపిస్తున్నాం?కోపంగా అన్నాడా వ్యక్తి

"భేవకూఫ్స్ లానే కనిపిస్తున్నారా "అనాలనుకుని అంటే మళ్ళీ చెంప చెళ్ళుమనిపిస్తారని డౌటొచ్చి ఆ ప్రయత్నమ్ విరమించుకుని "చెంప రుద్దుకుంటూ"పానీపూరి గురించి అతడడిగితే నన్నెందుకు కొడతారు? వెళ్లి ఆయన్ని కొట్టండీ..."ఉక్రోషంగా అన్నాడు.

"నిన్ను కొట్టిందికి అందుక్కాదు"ఆ నలుగురు ఒకేసారి అన్నారు.

"మరి టైం పాస్ కోసం కొట్టారా?కోపంగా అడిగాడు జేమ్స్

"నేను చెబుతాను భయ్యా"అని వినిపించింది.ఆ నలుగురితో పాటు జేమ్స్ కూడా ఆ మాటలు వినిపించిన వైపు చూసారు.

ఒక్కసారిగా ఎవరో ఆ గోడౌన్ షట్టర్ పైకెత్తినట్టు బయట నుంచి వెలుతురు లోనికి వచ్చింది..ఆ వెలుతురులో ఓ మనిషి నీడ కనిపిస్తుంది.తర్వాత షట్టర్ వేసిన చప్పుడు.

"ఎవరూ ....కౌన్ హై ? ఆ నలుగురు అగంతకుల్లో ఒకడడిగాడు

'తెలుగులో చెప్పాలా?హిందీలో చెప్పాలా?"అంటూ ఆ వెలుతురులో నుంచి  ఆ అపరిచిత వ్యక్తి ముందుకు వచ్చాడు ...

"సర్ మీరా ?ఆశ్చర్యంగా అన్నాడు జేమ్స్

చేతిలో ఒక పేపర్ కప్..అందులో పానీపూరి ..ఒక పానీపూరి నోట్లో వేసుకుని "ఏమాటకామాటే చెప్పుకోవాలి..హైద్రాబాద్ బిర్యానీకి ఎంత ఫేమసో పానీపూరీకీ అంతే ఫేమస్."అన్నాడు.

ఆ నలుగురు ఆగంతకులు విస్తుపోయి చూసారు.

"సర్ నన్ను వీళ్ళు ఎత్తుకొచ్చారు...ఎందుకెత్తుకొచ్చారో చెప్పమంటే మెంటల్ ప్రశ్నలు అడుగుతున్నారు"జేమ్స్ అన్నాడు...ఏడుపు గొంతుతో .

అతను జేమ్స్ దగ్గరికి వచ్చి కుర్చీకి కట్టిన కట్లు విప్పబోతుంటే నలుగురు ముందుకు వచ్చారు...

అతను వాళ్ళవైపు చూసి"అసలు మీ ప్రాబ్లెమ్ ఏమిట్రా? నేనేం మాట్లాడానో తెలుసుకుండమనేగా..నేను చెబుతాను..పాపం ఈ డ్రైవర్ భయ్యాను ఎందుకు కట్టేసారు?అని కట్లు విప్పేసి అదే కుర్చీలో కూచోని పానీపూరి తింటూ ఆ కప్పు ముందుకు పెట్టి ఇంకా రెండున్నాయి..కావాలంటే మీ ఇద్దరిలో ఎవరో ఇద్దరు తినండి .."అన్నాడు కామ్ గా .

ఆ ఆగంతకులకు మొదటిసారి పిచ్చెక్కిన ఫీలింగ్ కలిగింది.ఎంత కూల్ గా తమ ప్లేస్ కు వచ్చి పానీపూరి తింటూ...

*జేమ్స్ అతని వంకే చూస్తూ"సర్ నాకు బాండ్ సినిమా తెలుగులో చూస్తున్నట్టు వుంది... అసలు ఇదంతా ఏంటి సర్?ఆశ్చర్యం అనుమానం రెండూ మిక్సయ్యాయి అతని గొంతులో* .

"నీకు మూడుముక్కల్లో చెబితే అర్ధమయ్యే మేటర్ కాదు జేమ్స్...ముందు మనం బయటకు వెళ్దాం పద..మరో పది గప్ చుప్ తింటే కానీ ఆకలి చల్లారదు ..అంటూ జేమ్స్ ను తీసుకుని బయటకు నడవబోతుంటే నలుగురూ రౌండప్ చేసారు.నలుగురి చేతుల్లోనూ రాడ్స్ వున్నాయి.

వాళ్ళ వైపు చూసి తిరిగి జేమ్స్ వైపు చూసి తన చేతిలోని పానీపూరి పేపర్ కప్ జేమ్స్ కు ఇచ్చి.."నువ్వు ఈ రెండింటినీ లాగించు.నేనో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Detective+Siddartha**

* * *